VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

8 పేజీలు 1 వయా పైసలు రిజిస్టర్డు నెం. A-193

చల్లటియ చంపుటకు రక్తనాళములోని కిలోజోన్
కడుపులోని నులిపురుగులను నిర్మూలింపచేయుటకు సాన్‌టొమిక్స్

విశాలాంధ్ర

సంపుటి 9] విజయవాడ * 24 జూలై 1960 * ఆదివారం [సంచిక 117

స్థాపితము 1924 రెడ్డి అండ్ కో (రిజి.) గౌరవప్రదమైన పేరుగల సంస్థ
శాస్త్రీయమైన ఆయుర్వేద మేహపొడి బాల్లి సమస్త మేహరోగ నివారిణి
ఔషధములు తయారీదారులు
గ్యారంటీ చికిత్స
కేటాగు సలహా ఉచితము

3వ ప్రణాళిక ముసాయిదాపై కేంద్రం, రాష్ట్రాల మధ్య చర్చలు

ఆగస్టు పదవ తేదీనుండి ప్రారంభమౌతాయని ప్రకటన

రెండవ ప్రణాళికలో ప్రారంభమైన పథకాలకు ప్రాధాన్యం యిచ్చే సూచన

న్యూఢిల్లీ, జూలై 22

మూడవ ప్రణాళిక ముసాయిదాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు ఆగస్టు 10 నుండి వివరమైన చర్చలు జరుపుతారని, తద్వారా ఒక్కొక్క రాష్ట్రం వసూలు చేయవలసిన వన్నుల గురించి ఒక అభిప్రాయానికి వస్తారని తెలుస్తోంది.

పదవ తేదీనుండి ఒక్కొక్క రాష్ట్రం కేంద్రంతో మూడవ ప్రణాళిక ముసాయిదాపై సంప్రతింపులు జరపడానికి రెండు రోజులు గడువు తీసుకొనవచ్చును. ఆగస్టు 26వ తేదీనుండి ఒక్కొక్క రాష్ట్రప్రభుత్వం తయారు చేసుకొన్న ప్రణాళికలపై విస్తారమైన చర్చ జరుగుతుంది. రాష్ట్రప్రణాళికలు కేంద్ర ప్రణాళిక ముసాయిదా ప్రమాణానికి అనుగుణంగానే ఉండాలి చిన్న రాష్ట్రాల ప్రణాళికలు తప్ప మిగతా ప్రణాళికలు మూడు రోజుల పాటు చర్చించబడతాయి.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలనుండి వచ్చే ఆదాయంతో సుమారు 1,650 కోట్ల రూపాయల అదనపు వన్నులు వసూలు చేయాలని మూడవ ప్రణాళిక ముసాయిదా తలపెట్టింది. రెండవ ప్రణాళికలో ఈ రూపంలో వసూలుచేసిన ధనం వెయ్యి కోట్ల రూపాయలు. 1550 కోట్ల రూపాయలు వసూలు చేయవలసి ఉండేదట. ఈ శాస్త్రీయ ముసాయిదా పథకాన్ని జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించి తీరాలి. ఆ తర్వాత ఢిల్లీలో ఆగస్టు నెలాఖరున యీ రెండు దేశాల ప్రతినిధి వర్గాలమధ్య తిరిగి చర్చలు ఆరంభమవుతాయి.

(రూపాయలు కోట్లలో)

	కేంద్రం	రాష్ట్రాలు	మొత్తం
1. వ్యవసాయం, చిన్న ఇరిగేషన్, జాతీయాభివృద్ధి పథకాలు	175	850	1,025
2. పెద్ద, మధ్యతరహా ఇరిగేషన్	5	645	650
3. విద్యుచ్ఛక్తి	125	800	925
4. తపాలా, చిన్న పరిశ్రమలు	100	150	250
5. పరిశ్రమలు, ఖనిజములు	1,470	30	1,500
6. వార్తా, రవాణా సౌకర్యాలు	1,225	225	1,450
7. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు	300	950	1 250
8 ఇన్వెంటరీలు	200	—	2 0
మొత్తం	3,600	3,650	7,250

వివిధమైన ప్రాజెక్టుల్లోను, తదితర కార్యక్రమాలకు రూపం ఇచ్చేందుకై సులువుగా ఉండేట్లు స్థూలమైన కొన్ని సూత్రాలు ప్రతిపాదించబడ్డాయి

1. ప్రాజెక్టులకు సంబంధించిన తుది నిర్ణయాలు తీసుకోనేముందు శాస్త్రీయమైన అవసరాలను, ముఖ్యంగా మానవ శక్తి, వస్తువుల సౌలభ్యం, అందుకు అనుబంధమైన కార్యక్రమాలు, విద్యుచ్ఛక్తి రవాణా సౌకర్యాలు మొదలైన వాటిని దృష్టిలో ఉంచుకోవాలి

2 రెండవ ప్రణాళిక కాలంనుండి నిర్వహించబడుతున్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలి. సాధ్యమైనంత తక్కువ కాలంలో ఈ ప్రాజెక్టులనిర్మాణం పూర్తయ్యేందుకు తగినన్ని వనరులు కల్పించాలి

3. ఏటేటా ఉత్పత్తి కొనసాగుతూ ఉండాలి పెట్టుబడిపెట్టే ప్రతిస్థాయిలోను అత్యధిక ఫలితాలు అభించేట్లుగా ప్రణాళికలు తయారుచేయాలి తక్కువ కాలంలో పూర్తిచేయగల ప్రాజెక్టులను, అధిక కాలంలో నిర్మించగల ప్రాజెక్టులను సమతూకంలో ఉంచేట్లుగా చూడాలి

ఆర్థిక అవసరాల దృష్ట్యా వివిధ ప్రాజెక్టులలో వేటికి ప్రాధాన్యత ఇవ్వాలనేదాన్ను ఈ దిగువ అంశాలను పరిగణన లోకి తీసుకోవాలి వ్యవసాయం, ఎరువుల ఉత్పత్తి పెంచే పాటికి, రవాణా, విద్యుచ్ఛక్తి, బొగ్గు, పరిశ్రమలకు యంత్ర పరికరాలు, ఉక్కు పరిశ్రమలు మొదలైనవానికి, సాంకేతిక విద్య, శిక్షణా కార్యక్రమాలకు ప్రథమ స్థానమివ్వాలి

విశేషాదాయం ఎంత లభిస్తుందో కొంత కాలం మీదటగాని స్పష్టంగా తెలియదు కనుక, విశేషద్రవ్యం అవసరమయే పనుల నిర్మాణంలో కొంత మార్పుకనుగుణమైన విధానం అవసరం ఈ ప్రకారం పారిశ్రామిక కార్యక్రమాలు విస్తృతిధాలుగా విభజించబడ్డాయి

1 రెండవ ప్రణాళిక కాలంనుండి నిర్వహింపబడుతూ, ప్రస్తుతం నిర్మాణంలోనున్న పనులు.

2 విశేష ద్రవ్యం యింతకుముందే లభిస్తుందన్న హామీ ఇవ్వబడిన పనులు.

3 ప్రణాళికలో చేర్చబడినట్లుగా గుర్తించిన పనులు, వీటి నిర్మాణానికి అన్ని సదుపాయాలు చేయబడ్డాయి కాని విశేష ద్రవ్యానికి సంబంధించిన యే స్పష్టత యింకా చేయబడలేదు.

4 ముందు ఏర్పాట్లు పూర్తిచేసుకొని విశేషద్రవ్యం ఏర్పాట్లు చేసుకున్నట్టి కార్యక్రమాలు, ఈ కార్యక్రమాలను ప్రణాళికలో ఇంకా చేర్చుకోలేదు వీటిని గురించి సంపూర్ణంగా పరిశీలన జరిపిన తర్వాత, కొంత కాలానికి ప్రణాళికలో చేర్చుకోవచ్చును.

5 భవిష్యత్తులో కొన్ని అభివృద్ధి ఫలితాలపై ఆధారపడి, ప్రస్తుతం ఇదమిద్ధంగా ఊహించలేకపోయినట్టి పనులు.

సరిహద్దు సమస్యపై పెకింగ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 22

చైనా - భారత సరిహద్దుకు సంబంధించిన శాస్త్రీయ విషయాలను గురించి ప్రసుతం పెకింగులో చైనా అధికారులతో చర్చలు సాగిస్తున్న భారత అధికారుల బృందం ఆగస్టు మొదటి వారంలో భారతదేశానికి తిరిగి వస్తుందని తెలుస్తోంది.

ఆ తర్వాత ఢిల్లీలో ఆగస్టు నెలాఖరున యీ రెండు దేశాల ప్రతినిధి వర్గాలమధ్య తిరిగి చర్చలు ఆరంభమవుతాయి.

ఇటలీలో నూతన మంత్రివర్గం

రోమ్, జూలై 22

నూతన ఇటలీ ప్రభుత్వాన్ని ఏర్పరచడింది ఇటలీ అధ్యక్షుడు క్రిస్టియన్ డెమొక్రాట్ నాయకుడు సెల్బా ప్రధానిగా నియమించారు.

'అంతర్రాష్ట్రీయ ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషు అవసరం' శ్రీ రాజగోపాలచారి

మద్రాసు, జూలై 22

అంతర్రాష్ట్రీయ ఉత్తర ప్రత్యుత్తరాలకు, ఉన్నత విద్యాభ్యాసానికి ఇంగ్లీషు భాషే అట్టిపెట్టబడినప్పుడు అవసరమౌతుందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజాజీ పునరుద్ఘాటించారు

మద్రాసు క్రిస్టియన్ కాలేజి స్టూడెంట్స్ కాన్సిలేషన్ తాంబరంలో ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ రాజాజీ ఇంకా ఇలా అన్నారు:

"ఇంగ్లీషు అనేక దశాబ్దాలుగా యూనివర్సిటీల బోధనా భాషగా వుంది దేశంలోని వివిధ రాష్ట్రాలను ఐక్యంగా ఉంచుతున్న భాషకూడా అదే విస్తృత నిష్పాక్షం పొందడానికి ఇంగ్లీషు ఒక ముఖ్యసాధనం. అది లేకుండా శాస్త్రీయ, సాంకేతిక విషయాలను అధ్యయనం చేయడం కష్టం.

"అయితే హోధనా భాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడానికి వేరు వ్యతిరేకిని కాను కాని ప్రాథమిక దశలో విద్యను, యూనివర్సిటీ దశను కలగాపులగం చేసి గందరగోళ పరచకూడదు ప్రాథమిక దశలో మాతృభాషా బోధన మంచిదే కాని ఎక్కువగా సైన్సు, సాంకేతిక గ్రంథాలు ఇంగ్లీషులోనే ఉన్నందున, ఉన్నత విద్యాభ్యాస సమయంలో సరియైన ఇంగ్లీషు భాషా పరిచయం లేకపోతే, విద్యార్థులు ఇబ్బందుల పాలవుతారు."

'నేరం' రుజువైనవారి ఉద్యోగాలకు స్వస్తి

న్యూఢిల్లీ, జూలై 22

ఇటీవల కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన, కోర్టులో 'నేరం రుజువైన సమ్మెదార్లను ఉద్యోగాలనుండి బర్తరఫ్ చేయాలనీ, 'విచ్ఛిన్నకర హింసాచర్యలు, బెదరింపులు అక్రమప్రవర్తనకు' పూనుకున్నవారిపై క్రమశిక్షణచర్యలు గైకొనాలనీ కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలోని కేంద్ర శాఖల అధిపతులందరికీ ఆదేశాలిచ్చిందని నేడు అధికార యుత ప్రకటన వెలువడింది.

అధికార ప్రకటనలో యింకా ఈ క్రింది వివరాలున్నాయి: సైనికమైన ఉద్యోగులుగాక మిగతా వారందరినీ పనుల్లోకి ప్రవేశించేందుకు అనుమతిస్తారు అయితే సమ్మెకాలానికి చెందిన జీతంమాత్రం వారికి లభించదు. సమ్మెలో వారి పాత్రను గూర్చిన అంతిమంగా తీర్పులను ప్రభుత్వం ప్రకటించుతుంది.

"ఇటీవల సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వోద్యోగులపై తీసుకోబోయే శిక్షణా చర్యలను గూర్చి కేంద్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాలను అయా పర్యవేక్షణలో ఆయా శాఖలకు చెందిన తగిన అధికారులు సరైన తీర్పును, శిక్షణా తత్వాన్ని కలపనున్నారనే ప్రభుత్వం ఆశిస్తోంది.

"ప్రచారంవల్ల తప్పుత్రోవ పట్టిన వారి విషయంలో కఠినంగా ప్రవర్తించరాదని ప్రభుత్వం ఒక సాధారణ నిర్ణయానికి వచ్చింది. ఆదేసమయంలో, నిషిద్ధమైన సమ్మెను ప్రోత్సహించడమైనా, అందులో పాల్గొనడమైనా లెక్కలేకుండా చేయవచ్చునన్న అభిప్రాయాన్ని కలుగనివ్వరాదు

"కోర్టులలో నేరం రుజువైన ఉద్యోగుల ఉద్యోగాలను రద్దు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది తీవ్ర ఆక్షేపణీయమైన ప్రవర్తనగలవారు, ఉదాహరణకు విచ్ఛిన్నకర హింసాచర్యలు అక్రమచర్యలలో పాల్గొన్నవారిని తప్ప మిగతావారిని పనుల్లోకి అనుమతించాలి. వారిని కొంతకాలం పాటు సస్పెండుచేయాలి. క్రమశిక్షణా చర్యలు అనుసరించాలి. శిక్ష విధించుకు సంబంధించినవరకు అందుకు అధికారులు తీవ్రమైన తీర్పులు ఇవ్వవచ్చునని, శిక్షలతగ్గించడానికి కూడా వారికి అధికారమున్నదని ప్రభుత్వం వివరించి చెప్పింది. అయితే పెద్దఎత్తున బర్తరఫ్‌లు జరగాలని ప్రభుత్వ కోర్కెకాదు.

ప్రవర్తనా పట్టికలు

"క్రమశిక్షణా చర్యలకు గురికాని సమ్మెదార్లకు వారి ప్రవర్తనకు చెందిన పట్టికలో తగిన "ఎంట్రీ" వుంటుంది అలాగే కొంతమంది సభ్యులు సమ్మెలో పాల్గొన్నవారు, కొంతమంది పాల్గొనని సంఘాల విషయంలో పనిలోకి వెళ్ళిన వారి కాలాలూ ప్రవర్తనా పట్టికలలో తగిన "ఎంట్రీ"లు చేర్చాలి. ఉద్యోగుల ప్రమోషను, సామర్థ్య పరిశీలన, వగైరా విషయాల పరిశీలనకు వచ్చినప్పుడు ఈ ఎంట్రీలు గణనలోకి తీసుకోబడతాయి.

"సమ్మె కాలంలో పనుల్లోకిరాని సమ్మెదార్లకు ఆకాలానికి జీతాలులేవు సమ్మెలో పాల్గొన్న పారిశ్రామికేతర సంస్థలలోని కాంట్రాక్టిలోద్యోగులను ఉద్యోగాలనుండి బర్తరఫ్ చేస్తూ నోటీసు లివ్వబడ్డాయి ఈ ఈ సందర్భంలోకూడా ప్రత్యేకంగా ఆక్షేపణీయమైన ప్రవర్తన కలవారిని పనులలోనుండి సస్పెండుచేస్తారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

యూనియన్ల గుర్తింపు

"సమ్మెలో పాల్గొన్న యూనియన్లు లేదా సంఘాలకు ప్రభుత్వం యింకకుముందిచ్చినగుర్తింపును ఇప్పుడు ఉపసంహరించుకుంటుంది.

"సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వోద్యోగులపై తీసుకోబల్సిన క్రమశిక్షణా చర్యలకు సంబంధించినవరకు ఇప్పుడు పేర్కొన్న ఆదేశాలన్నీ కోర్టు వ్యవహారానికి సంబంధించినంతవరకూ అందరా రాష్ట్రాల అధికారులకు సంబంధించిన సమస్య. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కొన్ని సలహాలు పంపినప్పటికీ "శాంతి భద్రతలు బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదే"

అభిజ్ఞవర్గాల వ్యాఖ్యలు

ఇదిలావుండగా ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులను బట్టిచూస్తే సమ్మెచేసిన ఉద్యోగుల ఉద్యోగ కాలంలో మధ్య వ్యవధి ఏర్పడ్డట్టు పరిగణించబోవచ్చునని అభిజ్ఞవర్గాలవారంటున్నారు.

'శాఖల అధిపతులకు విస్తృతాధికారాలు తగవు'

ప్రభుత్వ ఆదేశాలపై శ్రీ జోషి ప్రకటన

బొంబాయి, జూలై 22

సమ్మెలో పాల్గొన్నవారిపై చర్యలు తీసుకోనేందుకు ప్రభుత్వం కేంద్రశాఖల అధిపతులకు విస్తృతాధికారాలు ఇవ్వడం తనకు బాధ కలిగించిందని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు సమ్మెదార్లపై తీసుకోబలసిన చర్యలను గూర్చి ప్రభుత్వం పంపిన ఆదేశాలపై వ్యాఖ్యానిస్తూ వారు ఈ ప్రకటన చేశారు

సంయుక్త కార్యాచరణ సమితి స్థాయీ సంఘం సుదీర్ఘమైన చర్చలు జరిపిన అనంతరం శ్రీ జోషి ఈ ప్రకటనచేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలుసుకునివచ్చిన శ్రీ అశోక్ మెహతాతో స్థాయీ సంఘ సభ్యులు సంప్రదించారు.

శ్రీ జోషి ఆ ప్రకటనలో ఇలా తెలిపారు.

"వ్యక్తిగతమైన ఇష్టానిష్టాలను పురస్కరించుకొని శాఖాధిపతులు తమ విస్తృతాధికారాలను ఉపయోగించడంతో అవి ఉద్యోగులకు నష్టకరంగా పరిణమిస్తాయి శిక్షింపబడిన ఉద్యోగులందరినీ ప్రభుత్వం వెంటనే తొలగించడానికి నిర్ణయించడం విచారకరం. యాదృచ్ఛికమైన పరిస్థితుల మూలంగానే చాలవరకు శిక్షలు సంభవించాయి. శిక్షితుల కేసులను పరిశీలించి మిగతావారి పరిస్థితి కూడా ఆదరించాలి.

సూపర్నుమరీ ఉద్వాసనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయించినందుకు హర్షిస్తున్నాను. ఎంతవరకు ఈవిధానం అమలు పరచబడుతుందో చూడవలసి వుంది. ప్రభుత్వ తీర్మానాలను సరిగా శాఖల ఉద్యోగులపై సస్పెన్షను ఉత్తర్వులు ఉపసంహరించుకొంటారనీ, కాంట్రాక్టిక, కాజువల్ ఉద్యోగులను పనులలో చేర్చుకుంటారనీ ఆశిస్తాను.

ఉద్యోగుల సంఘాల గుర్తింపును ఉపసంహరించరుదు, మంచి వాతావరణాన్ని సృష్టించదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాలని కోరుకున్నాను".

శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రభృతుల విడుదల

హైదరాబాద్, జూలై 28

కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన కార్మిక నాయకులు శ్రీ సత్యనారాయణ రెడ్డి, టి. బి విఠల్‌రావు, మల్లికార్జునరావు, సీతారాం, మరో ఆరుగురుని నిన్న సాయంత్రం ప్రభుత్వం విడుదలచేసింది

ఆర్డినెన్సు రద్దుచేయాలి భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

అలహాబాద్, జూలై 22

అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సును రద్దుచేసి, దానిక్రింద అరెస్టయిన వారిని, శిక్షింపబడినవారిని విడుదల చేయాలని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి పండిట్ దీనదయాళు ఉపాధ్యాయ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సమ్మెదార్లపట్ల ప్రభుత్వం సహకార బుద్ధితో ప్రవర్తిస్తుందని కేంద్ర హోం మంత్రి పండిట్ పంత్ హామీ ఇచ్చారని, అందుకు భిన్నంగా సమ్మెచేసిన ఉద్యోగులపై శిక్షణాచర్యలు తీసుకోవడంగూర్చి ఇప్పుడు ప్రభుత్వం పంపిన ఉత్తర్వులు ప్రభుత్వ యోగ్యతకు తగినట్టుగాలేవని శ్రీ ఉపాధ్యాయ ఒక ప్రకటన చేశారు నిరంకుశుడైన యజమానివైఖరిప్రభుత్వం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు.

ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి స్థాయీసంఘసమావేశం

బొంబాయి, జూలై 22

న్యూఢిల్లీలో ఈనెల 27 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి స్థాయీసంఘం సమావేశం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ నేడిక్కడ ప్రకటించారు

ఆ సమావేశానికి సంయుక్త కార్యాచరణ సమితి సమావేశం జరుగుతుంది.



1959-60 లో భారతదేశంనుంచి రు 641 కోట్ల విలువగల వస్తువులు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. కొరియా యుద్ధ సమయంలో తప్పితే ఇంకెప్పుడూ ఇన్ని ఎగుమతులు జరగలేదు. అలా ఎగుమతి అయిన సరుకుల్లోని ఫ్యాన్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు, ఆటోమొబైల్ డైనమోలు వగైరాలను ఈ చిత్రంలో చూడవచ్చు

కాంగోలో ఘోర హత్యాకాండ

బెల్జియం ముష్కరచర్య: 16 గురు కాంగోలీల మృతి

ఎలిజబెత్విల్లీ, జూలై 22

కాంగోలో తిష్ఠవేసిన బెల్జియం సేనలు నేటి ఉదయం కాటాంగా రాజధాని ఎలిజబెత్విల్లీకి వచ్చుచుంగా, 250 మంది కాంగో రిపబ్లిక్ సేనలతో తలపడ్డాయి. ఆ పోరాటాలలో పోరాటంలో బెల్జియం సేనలు రాకెట్లను ప్రయోగించడానికి వినియోగించే విమానాలతో దాడిజరిపాయి ఫలితంగా 16 మంది కాంగోసైనికులు చనిపోయారని వార్తలు 20 మంది గాయపడ్డారు బెల్జియం తరఫున ఇద్దరు చనిపోయారు ఆరుగురు గాయపడ్డారు. కాంగో స్వాతంత్ర్యం పొందిన తరువాత అనుభవిస్తున్న కష్ట పరంపరలో ఇంతటి ఘోరాతి ఘోరమైన ఎన్నడూ జరుగలేదని వార్త అందేసరికి కాంగోలీలను పైదీ అలా పట్టుకున్నారు.

కాంగోకు అమెరికా ఆర్థిక సహాయం

లుముంబా ప్రకటన

లియొపాల్డ్‌విల్లి, జూలై 22

అమెరికానుండి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని కాంగో పొందడానికి ఉభయ దేశాల మధ్య ఒక ఒడంబడిక కుదిరిందని కాంగో ప్రధాని లుముంబా నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడ జరిగిన ఒకపత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, తాను త్వరలో న్యూయార్కుకు వెళుతున్నానని, అక్కడనుండి కెనడా, మరికొన్ని దేశాలకూడా వెళ్ళి కాంగో దేశానికి సాంకేతిక సహాయాన్ని సంపాదించే ప్రయత్నం చేస్తానని లుముంబా చెప్పారు.

"కాంగో అంతర్జాతీయ మేనేజ్‌మెంటు కార్పొరేషన్" అనే అమెరికా కంపెనీతో కానీరోజు ఉదయమే ఒప్పందం కుదుర్చుకొన్నానని తెలిపారు.

కొందరు సలహాదారులతో మాడిలుముంబా నేడే న్యూయార్కుకు బయలుదేరనున్నారు.

బెల్జియన్ సేనలను బారికేడ్లనుంచే విమానాలు భద్రతా సంఘం చేసిన తీర్మానాన్ని లుముంబా హర్షించారు కాంగోలో బెల్జియం చాలా రాజకీయతప్పిదాలు చేసిందనీ, అయినప్పటికీ బెల్జియన్ సాంకేతిక నిపుణులు కాంగోలో ఉండాలనే తాను కోరుకున్నానని అన్నారు.

కాంగో అంతర్జాతీయ మేనేజ్‌మెంటు కార్పొరేషన్‌లోనూ బ్యాంకుల్లోనూ పారిశ్రామిక వేత్తలు, ఆర్థిక వేత్తలు, వ్యవసాయశాస్త్రవేత్తలు, ఇంజనీర్లు మున్నగు నిపుణులు వున్నారనీ, వారంతా జపాన్, హాలెండు, బెల్జియం జర్మనీ, కెనడా, ఫ్రాన్స్, అమెరికా మున్నగు దేశాలకు చెందిన వారనీ లుముంబా అన్నారు.

భద్రతా సంఘం తీర్మానాన్ని ప్రస్తావించి అందులో బెల్జియం సేనలు త్వరలో కాంగో విడిచిపోవాలని వున్నదికాబట్టి "ఇక సోవియట్ జోక్యానికి అవసరమే మీ లేదు" అన్నారు

బెల్జియం సాంకేతిక నిపుణులకు ఆహ్వానం

శ్రీ లుముంబా కొద్ది రోజుల్లోనే బెల్జియన్ సేనలు కాంగోను పూర్తిగా ఖాళీ చేసేస్తాయనే విశ్వసిస్తున్నానన్నారు

కాంగోలోని బెల్జియం సాంకేతిక నిపుణులను కాంగోలోనే ఉండవలసిందిగా లుముంబా కోరారు. వీరికి కావలసిన రక్షణ సంతరించి కాంగో ప్రభుత్వం కలిగిస్తుందన్నారు.

బెల్జియం సాంకేతిక నిపుణుల సహకారం కాంగో దేశానికి అవసరమున్నారు. లుముంబా ఇంకా ఈదిగువ విషయాలను తెలిపారు.

"మా అంతట మేమే అన్నిపనులూ జయప్రదంగా నిర్వహించుకోగలమని అందరికన్నా ముందు నేనే గుర్తిస్తున్నాను

కాంగోలోని బెల్జియం రాయబారి కెంటనే దేశం విడిచి పోవాలి. కాంగోలోని ప్రస్తుత విషమపరిస్థితి వంతటినీ అతనూ, బెల్జియం సేనాని, జనరల్ ఎమిల్ జాన్సెన్ కలిసి తెచ్చిపెట్టారు

నేను దేశంలో లేనప్పుడు ఉపప్రధాని ఆటోనికి దేశం ప్రధానిగా వ్యవహరిస్తారు.

నేను తిరిగి రావడానికి కారణం పదిరోజులు పడుతుంది ఉద్యోగులు, సలహాదారులు మొత్తం 15 మంది కాంగో వస్తారు

కాంగోలో తెల్లజాతీయులపై యేవైనా తమింపరాని చర్యలు జరిగి ఉంటే వాటికి బాధ్యులను మేము విడిచిపెట్టము ఒక తరహా వ్యక్తులే వాటికి కారకులు. అటువంటివారు అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ మొదలైన దేశాలన్నింటిలోనూ ఉంటారు.

ప్రయాణోద్దేశం

కాంగోను గురించి వాస్తవ విషయాలను అమెరికా ప్రజలకు తెలియజేయడానికే అమెరికా వెళ్తున్నాను

కాంగో ప్రజలను నిరాదరణకు లేని వారిగానూ, బందిపోటు దొంగలుగానూ, ఘాతుకులుగానూ చిత్రిస్తూన్న యూరోపియన్ పత్రికల తీవ్ర ప్రచారం సాగించాయి. ప్రస్తుత విషాద పరిస్థితులకు అసలుకారణం బెల్జియన్ మంత్రివర్గ విధానాలే అన్న సత్యాన్ని వారు ఉపసరి పరిచారని లుముంబా అన్నారు.

అ. భా. కమ్యూనిస్టు పార్టీ మహాసభ

సన్నాహక సంఘ సమావేశం

విజయవాడ, జూలై 23

అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ సన్నాహక సంఘ సమావేశం విజయవాడ 'విశాలాంధ్ర' కార్యాలయంలో ఆగస్టు రెండవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు జరుగుతుంది. సన్నాహక సంఘ సభ్యులందరు తప్పక హాజరు కావాలనీ కోరుతూ సన్నాహక సంఘ సమావేశకర్త శ్రీ కడియాల గోపాలరావు నేడొక ప్రకటన చేశారు.

తెరలేస్తోంది

దయ్యంగాదు; దేవుడు

"ఒక వెనుభూతం ఐరోపా ఖండాన్ని ఆవరించింది. ఆ వెనుభూతం కమ్యూనిజం"అనే వ్యంగ్యవాక్యంతో ప్రారంభమైంది "కమ్యూనిస్టు ప్రణాళిక". ఆప్రణాళిక పుట్టినది 1848లో. నాటికీ నేటికీ ఆ "వెనుభూతం" అంతరించలేదు సైగా ఒక్క ఐరోపాకేగాదు ఐదుఖండాలనూ పట్టి పీడిస్తోంది! దానికి అందకుండా అంతరపురం కట్టుకుంటాయని అమెరికా ఎంతగానో ప్రయత్నించింది అయినా ఫలించటంలేదు

ఆ మాటలు ,అమెరికాసుంచే విన వస్తున్నాయి అమెరికా యువకుల్లో కమ్యూనిస్టుప్రభావం పెరిగిపోతోందని రహస్య పరిశోధకసంస్థ కనిపెట్టింది! కమ్యూనిజం ప్రపంచం నలుమూలలకూ ఎలా వ్యాపిస్తోందో అధ్యక్షస్థానానికి పోటీ చేయబడ్డ ఆ భ్యర్థి కెన్నడీ కనిపెట్టాడు

"కమ్యూనిస్టు పలుకుబడి ఆసియాలోకి మరింతగా చొచ్చుకుపోయింది మధ్యాసియాపైకి కాలూని నిలిచింది. ఇప్పుడు ఫ్లోరిడాలోకు 90 మైళ్ళ దూరంలోకి వచ్చిపడ్డది". (జూలై 15)

జ్యోతిష్కులు పూహించిన మహా ప్రళయాలు ఆగిపోతున్నాయి. కాని కమ్యూనిస్టు వ్యతిరేక జోస్యుల పీడ కలలుమాత్రం వాస్తవరూపం ధరిస్తూనే వున్నాయి

ఇంతకూ కమ్యూనిజం పెద్ద భూతమేనా? అయితే దాన్ని జూచి భయపడతేమిటి? పైగా అపకాశంలోనూ వున్నవాళ్ళందరూ ఆ వెనుభూతాన్నే ఆదరించటం యెందుకు? ఆశ్చర్యిస్తున్నాడు జేనికి? జాజర్, భారీజం గతంలో ఉపద్రవ పరిస్థితుల్లో తోడ్పడ్డమని సోవియట్ యూనియన్‌ని అహ్వానించారు. కాస్ట్రో, లుమంబా అయిప్పుడు అహ్వానిస్తున్నారు.

ఒకప్పుడు బండెత సుందర్‌లాల్ అన్నాడు "రష్యాబేతాళుల్లో ఫ్రాడ్జిజర్ కాంచే లేకుంటాకుంటే ఈజిప్ట్ ఫ్రీయ్యేదో"అనిరహస్యంగా బాంబులేసు ఈజిప్ట్ రక్షణార్థం. వచ్చింది బ్రిటిష్‌ను హెచ్చరిస్తూ ఒక ఉత్తరం మాత్రమే వేసుకు ఆంగ్లో ఫ్రెంచి ఫ్రెనికులను నూజ్ కాలవ వదలి పొమ్మని చెప్పడానికి వచ్చినది బిరాసు సేనలే కాని పనిచేసిందిమాత్రం ఆజాటి సోవియట్ ప్రధాని లేఖే ఆ విషయాన్ని కొందరు అంగీకరిస్తారు, కొందరు అంగీకరించరు దయ్యాలను పిలిచినదాన్ని దేవుడని అంగీకరించటం అంటే తటపటాయింపు వెంటాడటం సహజం.

ఆజాడు ఈజిప్టుకు వచ్చిన పరీక్ష నేడు కాంగోకు వచ్చింది, బెల్జియం తన సేనల్ని ఉపసంహరించాలని భద్రతాసంఘం తీర్మానించింది బిరాసు సేనలు బెల్జియం సేనలను పాగనంచేందుకు కాంగోకు చేరాయి బహుశా బెల్జియం సేనలు తిరోగమించక తప్పదు. ఇదంతా ఊహితపు దృశ్యం. ఏదో గాలి వెనకనుంచి కొడుతోంది లేకుంటే ఇంత సులువుగా సామ్రాజ్యవాదులు ఏతీర్మానాన్ని ఆమోదించారు? ఎక్కడనుండి వైదొలగారు? 48 గంటల్లో వైదొలగకపోతే, ఆపని బిరాసు సేనలవల్ల కాకపోతే సోవియట్ యూనియన్‌కు అనహేయం చేయబడుతుని కోపరుల్నాన్నని కాంగో ప్రధాని లుమంబా ప్రకటించారు అవసరమైతే ఆ సహాయ మివ్వజానికి సిద్ధం అని సోవియట్ యూనియన్ ప్రకటించింది. అగటు గాలి అది.

కూబాపై అమెరికా ఫీంకారాలు కాస్తయినా "భయపడవలసిన అవసరం లేదు; వచ్చి ఆదుకోగలము"ని సోవియట్ యూనియన్ ప్రకటించింది. అవసరంలో అయిదు వేల మైళ్ళాచ్చి నిలువగా ఆదుకోగల శక్తిగూడా సోవియట్‌కున్న విషయం విదితమేగదా!

స్వతంత్రంగా నిలబడటానికేగాదు; అంగుకు పుష్టి చేకూర్చేందుకు కూడా సోవియట్ యూనియన్ తయారైంది. సామ్రాజ్యవాదులిత్వ నిరాకరించిన సహాయాన్ని అల్వాన్ డాం నిర్మాణానికి సోవియట్ యూనియన్ అందించింది వెనకబడ్డ రాజ్యాలకు ఉక్కుకర్మాగారమస్తే తిపుపెత్తనం పెంకుబోతుందనే సామ్రాజ్యవాదుల నమ్మకం. భారతదేశానికి భిలాయి ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి అలాంటి నిర్మాణాలకు తూడా అంగీకరించకతప్పనంత స్థితికి కమ్యూనిజం సామ్రాజ్యవాదులకు ముగుదాళ్లు పట్టి లాక్కొచ్చింది. సోవియట్ యూనియన్ పద్ద ప్రాపాయిలు చకగా కూబాకానుక్కున్నది. అందుకు తగినదాపెట్టుకొని కూబా పంచదారకొనమని అమెరికాకట్టింది. అదీ నేనేకొంటాన్నన్నది సోవియట్

వెనుభూతం. క్షీణించటంలేదు. కొన దినంకర్రిల్లతోంది. అసలది వెనుభూతమే కాదు ఆ విషయమూ అందరికీ తెలుసు కాకపోతే ఒక దయ్యంబాధ వదలించుకోవడానికి అంతరంటే పెద్దదయ్యాన్ని పిలిచి పీటలువేసి, తరిమికొట్టిన దద్దమ్మతనాన్నుకు ఈ రోజుల్లో.

అయితే కమ్యూనిజం దయ్యమన్న మాటనూ కాదనలేము పూర్జాజ్యవాదుల ఆటలు వెనుకటివలె సాగనియకుండా పట్టిపీడిస్తున్న వెరభూతంలేది స్వాతంత్ర్యం కాపాడుకుంటున్నవారికి మాత్రం అది దయ్యంగాదు, "దేవుడు"

దేవుడుగాదు; దయ్యం

దయ్యమనుకున్నది దేవుడైతే, దేవుడనుకున్నది దయ్యంగా తయారైంది. ఆ విషయాన్ని అమెరికా అధ్యక్షుడవ్వాలని ఉబలాటపడుతున్న కెన్నడీ చెబుతున్నాడు అమెరికా దయ్యాన్ని జూచి,

"స్నేహితులు తటస్థులవుతున్నారు తటస్థులు విరోధులవుతున్నారు. కొరియా పర్యటనలో అధ్యక్ష పీఠమధిష్ఠించ ప్రారంభించిన వ్యక్తి జపానులో ప్రవేశించకే పడవని విరమిస్తున్నాడు"

నిజం! అప్పుడనుకున్న దియాంగ్ కెక్‌కు అడుగు జారిపోయింది సింగ్‌మన్‌రీమీద ఎంతో ఆశలుపెట్టుకుంటే అత దక్కుడనుంచి పలాయనం చిత్తగించాడు మెండెస్‌కు శ్రీ కృష్ణజన్మస్థానం ప్రాప్తించింది అధ్యక్షుణ్ణి అహ్వానించబలసిందేనని కట్టుబట్టిన కీక్ విక్లాంగుడై కూర్చున్నాడు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు విప్లవ ప్రభుత్వాలు కాకపోయినా అప్పులని కాదనటంకూడాలేక సిగ్గిపోట్టబడే పక్షంగం మాత్రం కలగటంలేదు

యు-2 విమానంతో అనేకమంది అమెరికా మిత్రులు శత్రులయ్యారు శత్రుత్వం బూనటంతప్ప లాభదాయకం కాదనుకున్నవారు పైకం అమెరికాను సమర్థించలేకపోయారు. అంతేగాదు "మీ కొరివితో మేము తల గోక్కునలేము బాబూ" అని ఎదురయ్యారు.

ఉడికిపోయిన కృష్ణానికి మంచి ఫలాలెక్కడ పుడతాయి? మిత్రులకు ఎంత దూరమవుతున్నా కాలంతీరిన సామ్రాజ్యవాదులకు పిడప బుర్రుపుట్టక ఏమూకాయి? యు-2 తో ఆగక ఆర్ బి 47 ఉదంతం జరగకపోతే వచ్చిపడ్డది. అదీ కూలింది. కట్టుబడిన దొంగ అమెరికా, పరాభవాన్ని కప్పిపుచ్చుకోవటానికు పట్టుకున్న సోవియట్ యూనియన్‌పై అసత్యమతి పత్రాలు విసురుతోంది.

కాని బ్రిటనుకు కాళ్ళు గజగజలాడుతున్నాయి. అదీ అసత్యమతిపత్రం ఇకటి పడింది. కాని అది మొఖం దాటవేసుకునేందుకే. అమెరికా బ్రిటన్‌లో వున్న విమానాశ్రయాలను ఉపయోగించుకొని గిల్లికజ్జాపెట్టుకునే పాడుపనులన్నీ చేస్తోందనే ఆందోళన బ్రిటిషుప్రజల్లో బయలుదేరింది. బ్రిటన్ నుండి గూఢచారి విమానాలు బయలుదేరుతున్న విషయం తమకు తెలుసునని మాక్మిలన్ ప్రధాని చెప్పాడు బ్రిటిషు ప్రజలు గొంతెత్తుకు కేకలు పుట్టారు తెలియదంటే సామ్రాజ్యవాదుల తోడుదొంగమైత్రి బ్రద్దలయ్యేలావుంది. అప్పుడే బ్రాడ్‌బీచర్ బ్రూక్ అమెరికాపై కొన్ని విమర్శలు విసురుతున్నాడు. ప్రజాస్వామ్యం అని, ప్రపంచ విముక్తి దాతలమని చెప్పుకోవడం కట్టిపెట్టి "నీవు సామ్రాజ్యవాదివనని అంగీకరించమంటు ఆనేది బ్రిటర్ బ్రూక్ వాదం కనుక ఆ పుల్లోనే పలచనౌతోంది అమెరికా ప్రతిష్ఠ.

పందొమ్మిదవ శతాబ్దారంభంలో పాశ్చాత్య సామ్రాజ్యవాదుల కాడిడి నుండి కట్టుబడేందుకు పుట్టింది మన్రో సిద్ధాంతం. అమెరికా ఖండంలో అన్ని దేశాలూ కలిసి కట్టుగా వుండాలనేది ఆ కాటికోర్కె. ఆ పేరుతో యీ శతాబ్ది లోకనవత్సరంగడుపుకు నేడుకుమెరికా పూనుకుంటోంది. 1917 లో సాయుధదాడిచేసి పోర్టోరికోన్ను స్వాధీనం చేసుకుంది, 1954 లో గౌతమాలా విప్లవాన్ని అణచి తన పెత్తనాన్ని ప్రతిష్ఠించుకుంది కూబా విప్లవాన్ని కూడా మన్రోసిద్ధాంతం పేరిట అలాగే అణచాలని అమెరికా ఇప్పుడు ప్రయత్నిస్తోంది కాని కథ అడ్డంతిరిగింది. కూబా ఎదురుతిరిగింది మిగతావాళ్లు మాత్రం ఎన్నాళ్లు సాగుతాయి యీ ఆటలు?

అమెరికా అధ్యక్షులెవరైనా కావచ్చు అసలు అధ్యక్షుడు లేకపోయినా అమెరికా వ్యవహారం జరగే తీరున జరిగిపోతుందని ఐసెన్‌హోవర్ రుజువుచేశారని ఆమధ్య కృశ్చేవ్ అన్నాడు అందుకు కారణంలేకపోలేదు అమెరికాలో అసలు పెత్తనం 18 కుటుంబాలవారిది ప్రభుత్వం ఏమనుకున్నా ఏమనుకోక పోయినా సోవియట్ యూనియన్‌పై అసత్యమతి పత్రాలు విసురుతోంది.

కాని బ్రిటనుకు కాళ్ళు గజగజలాడుతున్నాయి. అదీ అసత్యమతిపత్రం ఇకటి పడింది. కాని అది మొఖం దాటవేసుకునేందుకే. అమెరికా బ్రిటన్‌లో వున్న విమానాశ్రయాలను ఉపయోగించుకొని గిల్లికజ్జాపెట్టుకునే పాడుపనులన్నీ చేస్తోందనే ఆందోళన బ్రిటిషుప్రజల్లో బయలుదేరింది. బ్రిటన్

తలలు మార్చడం సాధ్యమేనని బ్రిటిష్ శాస్త్రజ్ఞుని ప్రకటన

లండన్, జూలై 21

ఒకవ్యక్తి తలను, మరొకవ్యక్తికి అతికించటం సాంకేతికంగా సాధ్యమేనని, లండన్ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్రాలకు ప్రొఫెసర్ మెడావర్ నిన్న ఒక ప్రసంగంలో తెలియజేశారు

శ్రీ మెడావర్ ఇలా అన్నారు.

"సాంకేతికంగా చూస్తే ఒకరి తలను తీసి మరొకరికి అతికించడం సాధ్యమే కాలేయము, ప్లీహం, గుండెకాయ, మూత్రపిండాలలాగా ఇదే విధంగా అతికించటం సాధ్యమని స్పష్టమైంది

"తయారే ఒక వ్యక్తి అవయవాలు మరొక వ్యక్తి అవయవాలతో పొత్తు కలిపి, పనిలేనవి కాలవా అనే తిక్కు ప్రశ్న ఈ విషయంలో ఇంకా కృషి జరగవలసివుంది".

మొరాకోరాజు భారత సందర్శన

న్యూఢిల్లీ, జూలై 23

1963 జనవరి మొదటి వారంలో మొరాకో రాజు భారతదేశం సందర్శిస్తారని తెలుస్తోంది.

మొరాకో రాజుకు భారతదేశం చాలకాలంక్రిందనే ఆహ్వానం పంపింది ఇక ఈ కాలంలో మనదేశం రావలసిన వారు అనారోగ్యకారణంవల్ల రాలేక పోయారు.

కేంద్ర ఉద్యోగుల ఇబ్బందులు

పరిష్కరించేందుకు సంఘాన్ని నియమిస్తున్నట్లు పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 22

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇబ్బందులను పరిశీలించి తగిన నివారణోపాయాలను సూచించేందుకు గాను ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమిస్తుందని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ ఈరోజు కేంద్ర సర్వీసుల సంఘం తరపున ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు

వారింకా ఇలా అన్నారు

శిక్షణా చర్యలతో సేవా, ప్రభుత్వ ఉద్యోగుల ఇబ్బందులను తొలగించడానికి సత్వరచర్యలనుగూడ తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగాని, పోలీసు రాజ్యంమాత్రం కాదు అందువల్ల శిక్షణాచర్యలపైనే ఆధారపడియుండడం ప్రభుత్వానికి సాధ్యంకాదు పైగా తెలివితక్కువ అనిపించుకొంటుంది

ఉద్యోగుల ఇబ్బందులను పరిశీలించేందుకు సంఘాన్ని ఏర్పాటుచేయడం అవసరం ఉద్యోగులు కూడ ఈ సంఘాన్ని దృష్టిలోఉంచుకొనే వ్యవహరించాలి ఆ విధంగా ఉద్యోగుల, ప్రభుత్వం మధ్య సత్సంబంధాలను నెలకొల్పుకోవాలి ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఉద్యోగులతో అందరు మానవులు సమానమన్నదృష్టితో వ్యవహరిస్తుంది.

ఉద్యోగులు తమ ఇబ్బందులనెదుర్కొట్టగానే వ్యవహరించాలి. పిల్లలు సైతం తల్లి కోసం ఏడుస్తారుకదా! ఉద్యోగులంతా రాజ్యాంగ పద్ధతుల్లోనే వ్యవహరించాలి మంత్రులవద్దనుండి ఉద్యోగులవరకు రాజ్యాంగ పద్ధతుల్లో నడవకపోతే మిగతా ప్రజలకు ఆదర్శవంతంగా ఉండలేము కదా!

ఆర్థిక ఇబ్బందులు కాదనలేము కర్గరహిత సమాజం సృష్టించాలనుకొంటున్నాంకనుక, ప్రస్తుత సంతతివారు కొన్ని త్యాగాలు చేయడం తప్పనిసరి అవుతుంది

ఉద్యోగుల అవసరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొనే ఉన్నది ఉద్యోగులు ప్రభుత్వం యెడల యజమాని అనే దృష్టితో వ్యవహరించే టప్పుడు, మిగతా 40 కోట్ల ప్రజలను దృష్టిలో ఉంచుకోవాలి వారే నిజమైన యజమానులు ప్రభుత్వంకూడా ఒక ఉద్యోగి మాత్రమే

పరిశ్రమలలో పోటీ సంఘాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వవైఖరి

తీవ్రపరిణామాలకు త్రోవతీయగలదని పత్రికాగోష్ఠిలో సుందరయ్యగారి ఖండన

హైద్రాబాద్, జూలై 22

"ఏ.ఐ.టి.యు.సి. శాఖలు పనిచేస్తున్న పరిశ్రమలలో ప్రభుత్వం పోటీ సంఘాలను స్థాపిస్తోంది కమ్యూనిస్టు కార్యకర్తలపై హత్యలు జరగుతున్నా పట్టించుకోవటం లేదు. ఇదేరకమైన వివక్షను ప్రభుత్వం కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు సంభవించగల"వని ఆంధ్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు నేడు జరిపిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు

వర్షాకాలపు శాసనసభ సమావేశాలలో చర్చించబడిన సమస్యలను సమీక్షించటానికై శ్రీ సుందరయ్యగారు నేడు ఒక పత్రికా గోష్ఠి జరిపారు అందులో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు (ఈ గోష్ఠిలోని కొన్ని అంశాలను నిన్న ఇచ్చాము మిగతా వాటిని నేడిస్తున్నాము—సం)

"కమ్యూనిస్టుపార్టీతో సహా, ఇతర రాజకీయపార్టీలు సమ్మెకు అనుకూలంగా తగినంత ప్రజాభిప్రాయాన్ని సమీకరించలేకపోవటం కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెవిఫలం కావడానికి కుల కారణాలలో ఒకటి

"సమ్మెను సరిగా సంఘటితం తరచడంలో కార్మిక సంఘాలు కూడా విఫలమైనాయి. ప్రభుత్వం కక్షతో కొన్ని చర్యలు తీసుకుంటుందని. ఆ చర్యలనుండి ఉద్యోగులను కాపాడటం కార్మిక సంఘాల మొదటి కర్తవ్యం తమపై కేసులు బనాయిస్తున్న సందర్భాలన్నిటిలో ఉద్యోగుల అప్పీళ్లు చేసుకోవాలి ఈ విషయంలో కార్మిక సంఘాలు కమ్యూనిస్టుపార్టీ ఉద్యోగులకు అన్నివిధాలా సహాయపడతాయి.

'సమ్మెదాడులపట్ల ప్రభుత్వం ఎలాంటి వైఖరి అవలంబించాలి అనే విషయమై శ్రీ అశోకమెహతా చేసిన ప్రకటన చాలా హానికరమైంది. ఏ రాజకీయ పార్టీ అయినా, సమ్మెతో సంబంధమున్న ఏ వ్యక్తీ ఆలాంటి ప్రకటన చేయడు.

"కేంద్ర ఉద్యోగులకేతాలు పెంచితే ఆర్థికవిధానం దెబ్బతింటుందనే వాదన అర్థరహితం. ఉద్యోగబృందంసంతృప్తి చెందితే, వారు ప్రభుత్వ కార్యక్రమాలలో ఉత్పత్తి అయితే వారు ఉత్పత్తిదేశే అయి ధాన్ అమ్ముకునేదుకే యుద్ధ వాతావరణం అవసరం. వాళ్ళ నూనె వ్యాపారం దెబ్బతినకుండా చూసేందుకే కూబాతో తగాదా ఇవే సారాంశం.

ప్రజలకోసం, ప్రజలెన్నుకున్న ప్రజాప్రభుత్వం అమెరికాలా వుండాలని కలలుగన్నవారు కాట్లోవున్నారు అ కలలూ కాటి పాలయ్యాయి. అమెరికాలో పదమూడు కుటుంబాలు రాజ్యం వారి ప్రయోజనాల రక్షణార్థం ఏర్పడ్డవే యుద్ధ కూటాలా, స్వేచ్ఛా ప్రపంచ సంరక్షణ బాధ్యతలనూ చచ్చిపోయిన మన్రో సిద్ధాంతమనే దయ్యాన్ని తెచ్చి అడ్డం పెట్టుకునేదీ అందుకే

సామ్రాజ్యవాదం శీఘ్రంగా అస్తమిస్తోంది సామ్యవాదం విడుఖండాల్లోనూ అశాజ్యోతిగా వెలుగుతోంది.

—రవి

కేంద్ర ఉద్యోగులు

సమ్మెకు సంఘీభావం తెలిపిన సంఘాలు

న్యూఢిల్లీ, జూలై 22

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన సంఘాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి.

ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా పోస్టల్ అండ్ రూరల్ వర్కర్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స

దాస్య బంధనాలు ఛేదించుకోవడంలో స్వతంత్ర కాంగో రిపబ్లిక్ వీరోచిత పోరాటం

"నాగరికత, సంస్కృతి మనుష్యజాతి సరికి బ్రహ్మాండమైనటువంటి చీకటి ఖండాన్ని-ఆఫ్రికాను - వెలిగించాయి .. ఇందుకు కారణం కలసి వ్యవస్థలోనే గర్భితమైయుంది. రబ్బరూ, సారా, చౌకరకం గాజులు వగైరాలను ఎగుమతిపడంతోపాటు కలసి పెత్తందార్లు చీకటి ఖండానికి ఆకలి, దారిద్ర్యం, జాతి వివక్షలుకూడా బహూకరించారు. ఆఫ్రికా ఖండ ప్రజల హక్కుల్ని హరించివేశారు" అని ప్రముఖ ఆఫ్రికా రచయిత, విద్యావేత్త సార్జీ అబ్బులీ ఇటీవల ఒక వ్యాసంలో తెలిపారు

అబ్బులీ వివరించిన కలసి వ్యవస్థా, దాని రుచులూ తెలిసిన వేళల్లో పశ్చిమాఫ్రికాలోని బెల్జియం కాంగో ఒకటి

గత నెలాఖరులో కాంగో కు స్వాతంత్ర్యం వచ్చింది రిపబ్లిక్‌గా రూపొందింది అయినా శతాబ్దాలుగా దోపిడీకి మరిగిన బెల్జియం సామ్రాజ్యవాదులు స్వతంత్ర కాంగో జాతులలో చీలికలు పెట్టిభాగ్యవంతమైనకాంగోను మరికొంతకాలం దోచుకొనే ఉద్దేశ్యంతోనే తిరిగి దురాక్రమణకు తలపడ్డారు. స్వతంత్ర కాంగో ప్రభుత్వ అనుమతితోకంటా నే బెల్జియం సేనలు కాంగోలో ప్రవేశించి అనిశ్చిత పరిస్థితిని, దేశ కల్లోలాన్ని తెచ్చి పెట్టాయి. దేశంలో మరీ ఖనిజ సంపదకు ఆలవాలమైన కాటాంగా రాష్ట్రాన్ని కాంగో నుండి విడగొట్టాలన్న దుర్బుద్ధి పుట్టింది బెల్జియం అధికారులకు ఇందుకు కాటంగా లోని యూరోపియన్లకు అనుకూలమైన కొనాట్ పార్టీ నాయకుడూ, ముఖ్యమంత్రి అయిన షోంబే అండదండ అన్నాయి. కాటంగా రాష్ట్రంలో అణుశక్తికి ఉపకరించే రేడియోధార్మికపదార్థమైనయురేనియం ఖనిజం పుష్కలంగా లభిస్తుంది అందుకే అమెరికా, బ్రిటన్‌ల కన్ను కూడా ఈ రాష్ట్రంపైపడ్డాయి కాబట్టే కాటంగా రాష్ట్ర విభజనను వ్యతిరేకించనూ లేదు, ఆమోదించనూ లేదు. కిమిన్నాస్త్రీగా వుండి, ప్రజల్ని మోసగిద్దామని భావించాడు

కాటాంగా రాష్ట్రాన్ని కాంగో నుండి చీలదీసి స్వతంత్రదేశంగా చేయాలన్న ప్రయత్నం తోనే కాటాంగా కాదు. కాంగో కు స్వాతంత్ర్యం రాకముందు నుండీ బెల్జియం కాంగ

ఆర్థికరంగం

2. నెహ్రూ ప్రభుత్వం వేసిన పెద్ద తప్పుటడుగు

ధరల పెరుగుదలకు దోహదం చేసే పరోక్ష పన్నుల హెచ్చింపు

ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానంలో ధరల స్థిరీకరణ అత్యంత ప్రధానమైన విషయం. ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో ప్రభుత్వంధరలను స్థిరీకరించలేకపోగా, ఇందుకు కారణమైన ప్రైవేటు రంగాన్ని అదుపులోనికి తేలేకపోగా ఉద్యోగులపైన, కష్టించి పనిచేసే వర్గాలన్నిటిపైనా దాడి ప్రారంభించి పెద్ద తప్పటడుగు వేసింది.

సమ్మె విరమించిన ఉద్యోగులపై కక్షగట్టి వ్యవహరించే విధానాన్ని అమలు జరపడంచూస్తే ప్రభుత్వంతాను చేసిన ఈ తప్పటడుగును వెనుకతీసుకొనడానికి ఇష్టపడలేదు. ప్రణాళికల ద్వారా అమలుచేస్తామని వాగ్దానం చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ మూలబడే దుస్థితి ఏర్పడుతుంది.

ప్రభుత్వం సాగించుతున్న దమన విధానం ఒక్క కేంద్ర ఉద్యోగులతో నేపోదు 'ధరలను అదుపుచేయండి లేదా "ఆదాయాలు పెంచండి" అని, కేంద్ర ఉద్యోగులు కోరిన కోర్కెల చెళ్ళకేకలోనిఅశేష జనసామాన్యం-ఆర్థికంగా బాధ పడుతున్న మూడిక 90 మంది ప్రజలు ఉన్న విషయం మరిచిపోకూడదు

బిల్డ్ పత్రిక నూటిప్రశ్న వేసినట్లు, "అధిక లాభార్జనాపరులపైనా, దొంగ వ్యాపారస్తులపైనా ప్రభుత్వం ఎందుకు ఆర్డినెన్సులు ప్రయోగించదు? ఈనాడు ఉద్యోగులపట్ల అవలంబించే దమన నీతిని ఈ సంఘ వ్యతిరేక శక్తులపట్ల ఎందుకు చూపదు?" అని ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి అడిగే పరిస్థితులు ఏర్పడతాయి.

ఎడతెంపు ధరల పెరుగుదలకు ఏవేవో కారణాలు చెప్పి ప్రభుత్వం ఎన్నాళ్లో తప్పించుకొని పోలేదు. వ్యాపారులు అతి ధారాళంగా అప్పులు యివ్వకపోతే ఆహారధాన్యాలు, తదితర జీవితావసర వస్తువులను వ్యాపారస్తులు విపరీతంగా కొని నిల్వచేయలేరనీ, పట్టా వ్యాపారం ఇంత విశృంఖలంగా జరిగేదికాదనీ, ధరలు ఇంత ఎక్కువ పెరిగిపోయేవి కావనీ ప్రజలు గ్రహించగలరు

అటువిధంగా, దేశంలో ఉత్పత్తి, సరిపడా పెరుగుతూ ఆర్థికవ్యవస్థ వికసించే దశలో పున్నప్పటికీ తమకు ఆ ఫలితాలు ఎందుకు రాకపోయాయో నిత్య జీవితానుభవంతో ప్రజలు తెలుసుకోగలరు.

మొరార్జీ బడ్జెట్

గత మార్చినెలలో ప్రభుత్వం కొత్త బడ్జెట్ ప్రకటించగానే బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలైన ప్రధాన నగరాలలో షేర్ మార్కెట్, స్టాక్ మార్కెట్లు ధరలు కాగజుర్వల్లైకి లేచిపోయాయి దీనికి కారణం ఏమిటి? ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తయారుచేసిన బడ్జెట్‌లో పన్నులభారం పెట్టబడిదారి వర్గాలపైగాక ప్రజలపై నెట్టబడింది. పెట్టుబడిదారులపై పడే ప్రత్యక్ష పన్నులు తగ్గించారు ప్రజలపైబడే పరోక్షపన్నులను హెచ్చించారు కంపెనీల లాభాలపై పన్నులు తగ్గిపోయాయి ప్రజల జీవితావసర వస్తువులపై పన్నులు పెరిగాయి అందుచేత ప్రజలచేతుల్లోకి ఈ సరకులు వచ్చేసరికి మునుపటికంటే ఎక్కువధరలను కారుపరోక్షంగా చెల్లించుకోవలసివచ్చింది

అంటే పరోక్ష పన్నులు కూడా ధరల పెరుగుదలకు దోహదం చేయన్నమాట. ప్రభుత్వం పరోక్షపు పన్నులను హెచ్చించకపోతేఆభారాని, కంపెనీల లాభాలపైనే విధించితే, ఆ విధంగా వారి లాభాల పరిమితిని తగ్గించితే, యీబరువు ప్రజలపై పడేదికాదు ధరలు ఇంత పెరిగేవావు

బట్టలు, కిర్సనాయిలు, పంచదార, పుగాకు, అగ్గిపెట్టెలు, వనస్పతి, మున్నగు సరకులపై 1950 - 51, 1959-60 సంవత్సరాల మధ్య కేంద్ర ప్రభుత్వ ఎక్సైజు పన్నులు ఏ విధంగా పెరిగాయో చూదాం

రెండు ప్రణాళికల కాలంలో రు 86 కోట్లనుండి (1951-52లో) రు 880 కోట్లకు (1961-61అంచనా), ఎక్సైజు పన్నులు పెరిగాయి అంటే 847 శాతం అన్నమాట.

ఈ పది సంవత్సరాల కాలంలోను ఎక్కువ ఉత్పత్తి, వినియోగం జరిగింది గనుక, ఎక్సైజు పన్నుల ఆదాయం పెరిగిందనుకోవలసిఅంటేఅదిసాధ్యంకాదు, రిఫైన్డ్ డీసెల్ నూనెమీద, కేపరిజెంగ్ నూనెలమీద ఎక్సైజుపన్ను 16లక్షలు 1959-60 నాటికి 24కోట్లు అయింది 1958-59 లో ఈ నూనెలపై పన్ను 9 కోట్ల 60 లక్షలు. అంటే ఒక్క ఏడాదిలో 15 కోట్ల పన్ను పెరిగిందన్న మాట.

అలాగే పండదారపై అదనపు ఎక్సైజు పన్ను 1958 - 59 లో 6 కోట్ల 79 లక్షలుంటే ఒక ఏడాదిలో రు. 12 కోట్ల 90 లక్షలకు పన్ను పెరిగిపోయింది బట్టలపై రు 15 కోట్ల 27 లక్షలు, పొగాకుపై రు 8 కోట్ల 19 లక్షలు అదనపు ఎక్సైజు పన్ను పడ్డాయి

ఈ పన్నులన్నీ పడటంవలనే ఒక ఏడాదిలో పంచదార, బట్టలు, మొదలైన సరకుల ధరలు ఇంత పెరిగి పోయాయి. డీసెల్ నూనె రేట్లు పెరిగినందున బస్, లారీల రేట్లు పెరిగిపోయాయి.

ప్రత్యక్ష పన్నుల తగ్గింపు

ఇదే సమయంలో కంపెనీల లాభాలపై పన్నులు తగ్గించబడిగాయి కొన్ని రకాల కాస్మొటిక్స్ పన్నులు చూడండి

1950-51 లో కంపెనీలపై అదనపు లాభాల పన్ను 8కోట్ల 81 లక్షలుంటే 1955 - 56నాటికి 78 లక్షలకు 1959-60 నాటికి 70 లక్షలకు తగ్గించబడింది

1958-60 బడ్జెట్‌లో శ్రీ మొరార్జీ దేశాయి ఆదాయపన్నురేటు 30 శాతం నుండి 20 శాతానికి తగ్గించారు. 1.5 శాతం సర్చార్జి రద్దుచేశారు సూపర్ టాక్సులను 20 శాతం నుండి 25 శాతానికి (పన్నుల విధానాన్ని సౌలభ్యంచేసే పేరుతో) పెంచారు యిందువలన 51.6 శాతం బడులు 45 శాతం ఆదాయపన్ను మాత్రమే పడింది

ఈవిధంగా పన్నుల రేట్లుతగ్గించడం వలన కంపెనీలపై పన్నుల భారం ఏవిధంగా తగ్గిపోయిందో చూద్దాం.

ప్రత్యక్ష పన్నుల తగ్గింపు

	1957-58	1959-60
	లక్షలు	లక్షలు
తేయాకు	212	156
రబ్బరు	85	81
జొన్నగు	148	118
ఆహారధాన్యాలు		
పప్పులు	72	56
వనస్పతి	20	1
పంచదార	888	848
పొగాకు	244	178
వస్త్రాలు	644	211
విద్యుచ్ఛక్తిసామర్థ్యం	117	96
నుందులు	81	27
అగ్గిపెట్టెలు	50	29
వర్తకం	158	111

శ్రీ మొరార్జీ దేశాయి ఈ విధంగా దాదాపు రు 10 కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు పన్నులతగ్గించినట్లు అంచనా అన్ని సరకులపైన ఎక్సైజు సుంకాలు హెచ్చించడం, లాభాల పన్నులు తగ్గించడం ద్వారా మొత్తం

కేంద్ర ప్రభుత్వ ఎక్సైజు పన్నులు (కోట్ల రూపాయలలో)

	1950—51	1955—56	1959—60
	కో. ల.	కో. ల.	కో. ల.
కిర్సనాయిలు	0 - 28	2 - 48	6 - 35
పంచదార	6 - 46	18 - 58	46 - 40
అగ్గిపెట్టెలు	8 - 7	10 - 08	18 - 00
టైర్లు, ట్యూబులు	4 - 7	5 - 58	10 - 50
కాజుబుల్ ప్రొడక్ట్సు	2 - 19	3 - 82	5 - 00
వస్త్రాలు	9 - 26	28 - 18	43 - 00
సిమెంటు	—	2 - 22	16 - 50
పాదరక్షలు	—	0 - 84	1 - 10
సబ్బు	—	1 - 55	2 - 00
ఎలక్ట్రిక్ బల్బులు	—	0 - 25	0 - 88
కాగితం	—	3 - 68	7 - 50
వనస్పతి	—	0 - 29	13 - 09
శుద్ధిపరచిన డీసెల్ నూనె	—	0 - 16	24 - 00
పొగాకు	81 - 99	86 - 46	48 - 74
తేయాకు	3 - 36	3 - 17	7 - 65
ఆదనపు ఎక్సైజు పన్నులు			
పంచదార	—	—	12 - 90
వస్త్రాలు	—	—	20 - 49
పొగాకు	—	—	7 - 80

కంపెనీలపై పన్నులు

	1950—51	1955—56	1959—60
	కో. ల	కో. ల.	కో. ల
సర్చార్జి	—	0 - 8	—
అదనపులాభాలపన్ను	8 - 18	0 - 78	0 - 50
వ్యాపార లాభాలపన్ను	2 - 42	5 లక్షలనష్టం	0 - 5
కంపెనీలపై పన్నులుమినహా మిగిలిన ఆదాయపుపన్నులు			
సర్చార్జి	2 - 85	4 - 90	9 - 00
అదనపులాభాలపన్ను	2 - 49	0 - 80	0 - 25
వ్యాపార లాభాలపన్ను	0 - 76	0 - 22	0 - 5

పరోక్ష పన్నుల ఫలితాలు

పరోక్ష పన్నుల ఫలితాలు ప్రజల జీవితవ్యయం పెరగడానికి ఏవిధంగా దారితీస్తుందో చూడాలంటే 1955-56లో రిఫైన్డ్ డీసెల్ నూనెమీద, కేపరిజెంగ్ నూనెలమీద ఎక్సైజుపన్ను 16లక్షలు 1959-60 నాటికి 24కోట్లు అయింది 1958-59 లో ఈ నూనెలపై పన్ను 9 కోట్ల 60 లక్షలు. అంటే ఒక్క ఏడాదిలో 15 కోట్ల పన్ను పెరిగిందన్న మాట.

అలాగే పండదారపై అదనపు ఎక్సైజు పన్ను 1958 - 59 లో 6 కోట్ల 79 లక్షలుంటే ఒక ఏడాదిలో రు. 12 కోట్ల 90 లక్షలకు పన్ను పెరిగిపోయింది బట్టలపై రు 15 కోట్ల 27 లక్షలు, పొగాకుపై రు 8 కోట్ల 19 లక్షలు అదనపు ఎక్సైజు పన్ను పడ్డాయి

ఈ పన్నులన్నీ పడటంవలనే ఒక ఏడాదిలో పంచదార, బట్టలు, మొదలైన సరకుల ధరలు ఇంత పెరిగి

ఆర్థికభారాన్ని ప్రజలపై నెట్టారు. శ్రీ మొరార్జీ దేశాయి తాయకత్వాన కాకుల్ని కొట్టి గద్దలకువేసే పన్నుల విధానం ఈ విధంగా సాగింది దాని దుష్ఫలితమే నేటి అధికధరలు. ఇందుకు ప్రజల ప్రతిఘటన ప్రారంభమైంది కేంద్ర ఉద్యోగులతో ప్రభుత్వం పడుతున్న ఘర్షణ అంతర్యం ఇదే.

(అంకెలవివరాలన్నీ 'ఇకనామిక్ సర్వే' ఆఫ్ ఇండియా మిస్టు 1960 బడ్జెట్ అనుబంధ సంచిక నుండి)

జూలై 22 —పరశాల

స్వీకారం

కాంతి కిరణం
(కథలు) రచన పిటిఎస్ వెల రు 1 75.

మహాస్థాన్ (లేఖలు)
రచన. చలం; వెల. రు. 5 00.

బుజ్జిగాడు
(పక్షి జీవితకథ) రచన చలం, వెల రు. 1-50

ఈ మూడు పుస్తకాలు, ప్రచురించినది, ప్రజాప్రచురణలు ఏలూరు.

పీడిత జ్వాల
(గేయాలు) రచన జి యాదగిరి వెల రు. 1-0-0; ప్రతులు దొరకు చోటు గంధర్వకవిపేర పట్లకొండ పోస్టు, జనగామ తాలూకా, వరంగల్ జిల్లా.

కంచుకాగడా
శ్రీ వేలమూరు శ్రీనివాసరెడ్డి సంపాదకత్వాన నెల్లూరునుండి వెలువడుతున్న కక్షపత్రిక 'కంచుకాగడా' మా కార్యాలయానికి అందింది ఇది 12 వ సంచిక కేంద్ర ఉద్యోగుల సమ్మెను బలపరుస్తూ సంపాదకీయం, కార్మికసంఘవార్తలు, నెలూరునగారా, పల్లెనాడు మొదలైన ప్రత్యేక శీర్షికలు ఉన్నాయి విడిప్రతి వెల 12 నయా పైసలు, సంవత్సరం చందా రు 8-0-0

గ్రంథ సమీక్ష

కథ, నవల, నాటకం - వలెనే వ్యాసం కూడా ఒకసాహిత్య ప్రక్రియ. వ్యాసంలో ఎత్తుబడి, వివరణ, ముగింపుల మధ్య చక్కని సమన్వయం అవసరం ఆదినుండి అంతంవరకు- రచయిత చిత్తశుద్ధి, నిజాయితీ, కళాదృష్టి వ్యక్తమౌతూ ఉండాలి.

చారిత్రక వ్యాసాల విషయంలో పైలక్షణాలు మరింత అవసరం ఈ హంగులన్నీ అమరినప్పుడు చారిత్రక వ్యాసాలెంత ఆకర్షణీయంగా ఉంటాయో, అలక్షణాలు లోపించినప్పుడు అంతకీలకంగాను తయారౌతాయి ఏదో ఇంత సమాచారాన్ని పోగుచేసి ఇనుక కుప్పలు పోసినట్లు వాస్తే, అది వ్యాసం అనిపించుకోదు ఇవన్నీ గౌరవానికి భంగం కలుగుతుంది

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ గారు వ్రాసిన 'వ్యాస మంజూష', శ్రీ కోన వెంకట్రాయ శర్మగారి 'చరిత్ర పరిశోధకులు' చదువుతున్నప్పుడు పై భావాలు కలిగితీరుతాయి

వ్యాస మంజూష-వెల 1-25 నయా పై. లక్ష్మీనారాయణ గ్రంథ మాల. 24 ఎ. తాండవరాయ గ్రామణివీధి, తండయార్‌పేట, మద్రాసు-21.

శ్రీ శర్మగారు వేర్వేరు సందర్భాలలో వ్రాసినవ్యాసాలు ఈసంపుటిలో ఉన్నాయి. మధురకవి లినరాజి మల్లమ్మ, తంజావూరు నాయకరాజులు, చారిత్ర పరిశోధనలలో మెరలేదొరకు సాయపడిన శాసనశోధకులు జీవితాలు - తదితర వ్యాసాలు ఈ సంపుటిలో ఉన్నాయి భావగ్రాహి, అందులో నూనరశ్రాహి కాదు.

రాజీమంగమ్మ పరిపాలనా సమర్థురాలు కానివ్యక్తికథ పడవడిక మాత్రం హేయమైనది. అంతటి సామర్థ్యం యింతటి అశ్లీలత- రెండూ ఒకేవ్యక్తిలో ఎలా పొసగుతాయనే సందేహం శ్రీ శర్మగారికి కలిగింది

కొంతమంచి, కొంతచెడు కలసిఉండడం జీవితధర్మంగా తోస్తుంది చారిత్రక వ్యక్తుల విషయంలోను యిదేశాస్త్రం మంచినిమాత్రమే గమనించి చెడుపై సఫేదు పూయనక్కరలేదు. చెడును మాత్రమే చూసి మంచిని నిరాకరించటమూ సరికాదు.

16వ శతాబ్దిలో ఇంగ్లాండునుపరిపాలించిన 8 వ హెన్రీ అతి సమర్థుడు. కాథలిక్ మత బంధనం నుండి బ్రిటన్‌ను విముక్తి కలిగించిన వ్యక్తి అయితే 8 మంది భార్యలను, ఒకరి తర్వాత ఒకరిని ఉరికంబాని కెక్కించిన కఠినుడు అలాంటి వ్యక్తులు ఎందుకోర్వదగారరేది మనస్తత్వ శాస్త్రానికి చెందిన సమస్య అలాంటి వ్యక్తులన్నారరేది చరిత్ర, జీవితానుభవం. పరిశోధకులకు కావలసింది వాస్తవికత మాత్రమే ఇక రెండవ గ్రంథం.

చరిత్ర పరిశోధకులు: వెల 2 రూపాయలు. వెంకట్రామ అండ్‌కో, విజయవాడ-1

ఈ గ్రంథంలో పాపియాన్ మొదలు కొని చిలూకూరి వీరభద్రరావుగారి వరకు 18 గురు పరిశోధకుల జీవిత చరిత్రలున్నాయి

ఈ ఎన్నిక చేయటంలో రచయిత ఒకక్రమాన్ని పాటించినట్లులేదు. చిలుకూరి వీరభద్రరావుగారిదివిరం తర్వాత శ్రీపోతిశలింగంగారి చరిత్ర ఏక్రమాన్ని అనుసరించి వచ్చినట్లు?

వ్యాసాలలో స్పష్టత కంటే ఆడంబరం హెచ్చు

ఇళ్ళభాన "అట్టిండు నెప్పినది యేని విరఁదగ్గడియ్యు బాటింపఁదగ్గడియఁగాదని"— పేజీ 29

"చిన్నయ సూరికాలంనాటి తెనుగునే ఈనాటికీ వ్రాయవలసిన అగత్యమేమో బోధపడదు భావంలో ఎంత పరిణామం వచ్చినా, పదోన్నతి కూడేసుమా అని చెప్పకోవటానికా?

రచనకొక లక్ష్యం ఉండాలి లక్ష్యానికి తగిన భావము కావాలి కావ్యానికి ప్రతివాక్యం పారమార్థికతతో పరిస్తున్నాడనే గుర్తింపు ఉండాలి దురదృష్ట వశాత్తు ఈ రెండుగ్రంథాలలోను అట్టి దృష్టి కొరవడుతున్నది.

— బలరామమూర్తి

వింత ప్రకృతి

రచన జి వి రామమూర్తి, వెల 0 75, కళ్యాణి పబ్లికేషన్స్, మారిస్ పేట, తెనాలి

కథలరూపంలో ప్రకృతి విజ్ఞాన విషయాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పడానికి శ్రీ జి వి రామమూర్తిగారు తలచిన పుస్తకంలో ప్రయత్నించి కృతకృత్యులయ్యారు. వానరాము, సీతారాం, చిలుక, తేనెపట్టు

అనుభవం

రచన డాక్టరు గుంటుపల్లి రామధాత్రి, వెల రు 1-12 భవానీ పబ్లిషింగ్ హౌస్, విజయవాడ

డాక్టరు గుంటుపల్లి రామధాత్రి మూర్తిగారు వయోజనులకు పిల్లలకు సులభోపకమైన రీతిలో ఇచ్చిన ఆరోగ్యశాస్త్రంపైన, సంఘజీవనంపైన గ్రంథాలవ్రాశారు ఈ పుస్తకంలో నిత్యజీవితంలో కాదుకలుగుతుండే విద్యుచ్ఛక్తి, టెలిఫోన్, సినిమా రేడియో మొదలైనవి వాటిగురించి ఇటుబాంబు, లోహాలు మొదలగు క్లిష్టమైన విజ్ఞాన విషయాలవరకు రచయిత నిత్యజీవితానుభవాలతో పోలచేసి కథలుగా చెప్పగలుగుటం వెనకటి గుత్తసంస్థలు మాత్రమే

ఈ అధిక ధరలకు వ్యతిరేకంగా పెద్ద ప్రజాఉద్యమం బయలుదేరింది

ధరలు తగ్గించలేకపోయింది

ఫలితంగా ధరలను తగ్గించడానికి ప్రభుత్వం చర్యలను తీసుకోవలసి వచ్చింది. మధ్యధరం చిన్న వర్తకులు మాద, చాలా తీవ్రమైన చర్యలను తీసుకుంది ప్రభుత్వమే అనేక బట్టల దుకాణాలను, ఆహార పదార్థాల దుకాణాలను తెరిచింది. అయినప్పటికీ లాభం లేక పోయింది. పరిస్థితులు కాగుపడలేదు స్టోర్సుల్లోను, ఓడ రేవుల్లోను గుట్టలుగా పడిఉన్న సరకులను స్వేచ్ఛగా రవాణా చేయడంకాని, సరఫరా చేయడంకాని జరగలేదు

"డబ్బిచ్చి వలసి పరిపాలకుల చేతుల్లో నుండి స్వాధీన పరచుకున్న పారిశ్రామిక వాణిజ్యసంస్థలను తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని ప్రజలు భావించారు. కాని విదేశనిరంతకులు కంటే అధ్వాన్నంగా ప్రవర్తించే కొన్ని గ్రూపులచేతుల్లో ఈ సంస్థలను ఉంచారు. పలుకుపడికల్గిన ఈ గ్రూపులు తమలో తాము తమ్ముళ్ళు ఈ సంస్థలద్వారా ప్రభుత్వాదాయం కాగాన్ని, తమ ఆర్థిక స్వలాభంకోసం వినియోగించుకొనే బూర్జువావర్గం క్రింద తయారయ్యాయి వీరిలోనిరంతర బూర్జువావర్గం రూపొందిన కార్మిక వర్గాన్ని, జాతీయ బూర్జువావర్గాన్ని కూడా అణచివేయడం తయారైంది చివరకు ఈ నిరంకుశ బూర్జువా వర్గాన్ని ఆధారంచేసుకుని వీరు కల్గించే పరిస్థితులను ఉపయోగించుకొని సామ్రాజ్యవాదులు తమ దోపిడి విధానాన్ని కొనసాగించడానికి యత్నిస్తున్నారు

